# మనం



# విశాఖపట్నం

అనకాపల్లి, అల్లూరి, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం

గురువారం | 26 | సెప్టెంబర్ | 2024 పేజీలు: 8


## చిత్తశుద్ధితో అధికారులు పనిచేయాలి



2

# విశాఖ ఉక్కుకు పూర్వవైభవం తీసుకువస్తాం

స్టీల్ ప్లాంట్ పై అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం
విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రశ్నే లేదు
చంద్రబాబు కేంద్రంతో చర్చించిన తర్వాత నిర్ణయం
మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో స్టీల్ ప్లాంట్ అంశంపై చర్చించిన కూటమి నేతలు



విశాఖపట్నం సెప్టెంబర్ 25 మనం న్యూస్: విశాఖ ఉక్కుకు పూర్వవైభవం తీసుకువస్తామని విశాఖ ప్రాంత కూటమి నేతలు స్పష్టం చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కారంపై అందరితో చర్చించి ఏకాభిప్రాయానికి రావాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల ప్రకారం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో విశాఖ ప్రాంత కూటమి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు రాడిసన్ బ్లూ రిసార్ట్ లో సమావేశమయ్యారు. విశాఖ స్టీల్ ప్లాంట్ అంశంపై విస్తృతంగా చర్చించారు. అందరూ తమతమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. విశాఖ ప్రాంతంపై తనకు ప్రత్యేక అభిమానం ఉందన్నారు. పాదయాత్ర సమయంలోనూ విశాఖ స్టీల్ కు శాశ్వత పరిష్కార చూపుతామని హామీ ఇచ్చామన్నారు. విశాఖ ఉక్కు తో ప్రతి తెలుగు వారికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. హైదరాబాద్ లో తమ ఇంటి నిర్మాణ సమయంలోనూ విశాఖ స్టీల్ వినియోగించిన విషయాన్ని గుర్తుచేశారు. విశాఖ ఉక్కు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించి కార్మికుల కళ్ళలో ఆనందం చూడాలనే దృఢ సంకల్పంతో కేంద్రంలోని పెద్దలతో సంప్రదింపులు చేస్తున్నానని లోకేష్ అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పై అందరి సలహాలు, సూచనలు స్వీకరించారు. విశాఖ ఉక్కుకు పూర్వవైభవం తీసుకువస్తామని, అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం లభిస్తుందని ఈ సందర్భంగా కూటమి నేతలు వెల్లడించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రశ్నే ఉత్పన్నం కాదని స్పష్టం చేశారు. సమావేశం వివరాలను చంద్రబాబునాయుడు గారితో చర్చించడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడిన తర్వాత స్టీల్ ప్లాంట్ అంశంపై చంద్రబాబుగారు నిర్ణయం వెల్లడిస్తారన్నారు. అందరూ కూర్చొని మాట్లాడుకుంటే పరిష్కారం కాని సమస్యే ఉండదు. అటువంటి సంప్రదాయం విశాఖ ఉక్కు తో మళ్ళీ ప్రారంభించాం. రానున్న రోజుల్లో ఇతర సమస్యల పరిష్కారం కోసం కూడా అందరూ కలిసి చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. సమస్యల పరిష్కారం కోసం ఇదే సంప్రదాయం రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని చంద్రబాబునాయుడు గారు సూచించారని, ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా నడుచుకుంటామని లోకేష్ తెలిపారు.



## కాంట్రాక్టు స్టాఫ్ నర్స్ లకు న్యాయం చేకూరే విధంగా చర్యలు తీసుకోవాలి

జీవీఎంసీ ఉద్యానవన విభాగంలో అక్రమాలు సహా పలు అంశాలు ప్రస్తావన
మన్యం ధీరుడు చిత్రానికి పన్ను మినహాయింపు ఇవ్వాలి
మంత్రి నారా లోకేష్ తో తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ భేటీ

2

## ఎన్ఏఓబిపైన హోం మంత్రి అనిత సమీక్ష



నక్కపల్లి సెప్టెంబర్ 25 (మనం న్యూస్):- అనకాపల్లి జిల్లా యస్. రాయవరం మండలం వాకపాడు పంచాయితీ పరిధిలో వాకపాడు, బంగారమ్మపాలెం,వాతాడ గ్రామాల ఎన్ ఏఓబి నిర్వాసిత ప్రాంతాల ప్రజలతో హోంమంత్రి అనిత, జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, మరియు జిల్లా ఎస్పీ దీపిక పాటిల్ తో కలిసి మంగళవారం సాయంత్రం సమావేశమయారు.నక్కపల్లి మండలం సారిపల్లపాలెం మంత్రి స్వగృహం వద్ద జరిగిన సమావేశానికి అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్,ఎస్పీ దీపిక,నర్సీపట్నం ఆర్డీఓ,అధికారులు హాజరయ్యారు. దేశరక్షణ కోసం తమ భూములు ఇచ్చామని,జీవణ ఉపాధికి ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని బంగారమ్మపాలెం మత్స్యకారులు కోరారు.యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి,జెట్టి నిర్మించి శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేసారు.అలాగే బంగారమ్మపాలెం గ్రామస్తులపై పెట్టిన కేసులపై కూడా ప్రస్తావించారు.ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ మత్స్యకారుల జీవనఉపాధికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.జెట్టి నిర్మాణంపై కూడా దృష్టి

..మిగతా 2లో



## ఘనంగా శ్రీనివాసుని క్షమాపణ మహా యజ్ఞం

డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, సౌత్ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మహా యజ్ఞం
జోరు వానలో కొనసాగుతున్న శ్రీనివాసుని క్షమాపణ మహా యజ్ఞం
సిటీ నలుమూల నుంచి భారీగా చేరుకున్న కూటమి శ్రేణులు

2

# ఎన్ఏఓబిపైన హోం మంత్రి అనిత సమీక్ష

మొదటి పేజీ తరువాయి...

సారించాలన్నారు.వాకపాడు పంచాయితీలో గల ఎన్ ఏ ఓ బి నిర్వాసిత గ్రామాలకు మంచి జరిగేలా చూడాలని అధికారులకు మంత్రి సూచించారు.అలాగే బంగారమ్మపాలెం గ్రామంలో కల్వర్టులు నిర్మిస్తామని మంత్రి చెప్పారు. బంగారమ్మపాలెం గ్రామస్తుల ఎన్ ఏ ఓ బి సంబందించిన కేసుల వివరాలు ఇవ్వాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని ఎస్పీ దీపిక చెప్పారు.ఈ సమావేశంలో చర్చించిన అంశాలపై గ్రామస్తులతో చర్చిస్తామని, మరోసారి అధికారులతో సమావేశం నిర్వహించాలని ఎన్ ఏ ఓ బి నిర్వాసితులు మంత్రిని కోరారు.త్వరలో మరోసారి సమావేశం నిర్వహిస్తామని మంత్రి చెప్పారు.



# ఘనంగా శ్రీనివాసుని క్షమాపణ మహా యజ్ఞం

**డిప్యూటీ సింఎం పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, సౌత్ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మహా యజ్ఞం**

**జోరు వానలో కొనసాగుతున్న శ్రీనివాసుని క్షమాపణ మహా యజ్ఞం**

**సిటీ నలుమూల నుంచి భారీగా చేరుకున్న కూటమి శ్రేణులు**

**దీక్షా శిబిరానికి మద్దతుగా పలు సంఘాల నేతలు, ప్రముఖులు హాజరు**

**గోవింద నామాలతో మారుమ్రోగిన దీక్షా శిబిరం**

విశాఖపట్నం సెప్టెంబరు 26 మనం న్యూస్: తిరుమల వేంకటేశ్వర స్వామి పవిత్ర ప్రసాదం లడ్డూ తయారీలో కల్తీ చేసిన నెయ్యి వినియోగం భక్త జనకోటి మనోభావాలను దెబ్బ తీసిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటైన పాలక మండలి వ్యవహార శైలి, లడ్డూ కల్తీ ద్వారా చేసిన అపచారానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకు శ్రీకారం చుట్టారన్నారు. పవన్ కళ్యాణ్ చేస్తున్న ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఎల్ఐసి బిల్డింగ్ వద్ద మహా యాగం నిర్వహిస్తున్నారు.ఈ కార్యకమంలో హోమం నిర్వహించి, దీక్షలో పాల్గొన్నారు.ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ తిరుమల ప్రసాదాన్ని భక్తులు పరమ పవిత్రంగా భావిస్తారన్నారు.లడ్డూ తయారీలో కల్తీని కలలో కూడా ఊహించలేము. ఈ ఘటనపై ప్రతి ఒక్కరిలో వేదన ఉంది. పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావం తెలియచేయడం అందరి బాధ్యత. దైవానికి ఎవరి వల్ల అపచారం జరిగినా,అపచారం చేసినవారికి ఆ పశ్చాత్తాప భావన లేకపోయినా లోక క్షేమం కోసం ప్రాయశ్చిత్త దీక్ష చేయాలని పవన్ కళ్యాణ్ సంకల్పించారన్నారు.రేపటి నుంచి మరిన్ని కార్యక్రమాలు చేస్తామని అన్నారు.కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు,వివిధ నియోజవర్గ ఇన్చార్జి లు,పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ లు,ఉత్తరాంధ్ర జిల్లాల కో ఆర్డినేటర్ లు,జిల్లా నాయకులు,గ్రేటర్ విశాఖ కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్ లు,వార్డ్ అధ్యక్షులు,వివిధ విభాగాల అధ్యక్షులు,కూటమి శ్రేణులు, వీర మహిళలకు,పార్టీ కార్యకర్తలు టిడిపి,బిజెపి నేతలు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు స్టాఫ్ నర్స్ లకు న్యాయం చేకూరే విధంగా చర్యలు తీసుకోవాలి

**జీవీఎంసీ ఉద్యానవన విభాగంలో అక్రమాలు సహా పలు అంశాలు ప్రస్తావన**

**మన్యం ధీరుడు చిత్రానికి పన్ను మినహాయింపు ఇవ్వాలి**

**మంత్రి నారా లోకేష్ తో తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ భేటీ**

విశాఖపట్నం, సెప్టెంబరు 25 మనం న్యూస్: రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ను తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్.. బుధవారం హోటల్ నోవాటెల్ లో కలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలను వివరించి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా జీవీఎంసీ ఉద్యానవన విభాగంలో ప్రజాధనం దుర్వినియోగం ఆరోపణలు, స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జీవిత కథ ఆధారంగా నిర్మించిన మన్యం వీరుడు చిత్రానికి పన్ను మినహాయింపు, కాంట్రాక్టు స్టాఫ్ నర్స్ ల విధుల రెగ్యులర్ చేయడం అంశాలను బి.వి.రామ్ ప్రస్తావించారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎటువంటి టెండర్ల ప్రక్రియలో పాల్గొనకూడదని, అయినప్పటికీ వాళ్ల భార్యల పేరుతో... నామ మాత్రంగా పనులు చేస్తూ భారీగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఇద్దరు స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు దుర్వినియోగానికి కారణం అవుతున్నారన్నారు. వీరికి జీవీఎంసీ ఉద్యానవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ దామోదర రావు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ప్రజాధనం దుర్వినియోగం కాకుండా ఉండేందుకు దోషులు ఎవరో నిగ్గు తేలాలంటే సమగ్ర విచారణ అవసరమన్నారు.



## మన్యం ధీరుడు చిత్రానికి పన్ను మినహాయింపు ఇవ్వాలి

ఇటీవల విడుదలైన మన్యం ధీరుడు చిత్రానికి పన్ను మినహాయింపు ఇవ్వాలని మంత్రి నారా లోకేష్ కు బి.వి.రామ్ విజ్ఞప్తి చేశారు. అల్లూరి సీతారామరాజు జీవిత కథ ఆధారంగా నిర్మించిన మన్యం ధీరుడు చిత్రానికి మంచి ఆదరణ లభిస్తుందన్నారు. అయితే అల్లూరి సీతారామరాజు ఆశయాలను ప్రజల్లోకి మరింతగా తీసుకు వెళ్లేందుకు వీలుగా టికెట్స్ లో కొంత భాగాన్ని తామే భరిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో 18 సంవత్సరాల లోపు పిల్లలకు కేవలం 50 రూపాయలకే, పెద్దలకు 100 రూపాయలకే మన్యం వీరుడు చిత్రాన్ని చూసే అవకాశం వెంకటేశ్వర థియేటర్ విశాఖలో కల్పిస్తున్నామన్నారు. అయితే ఈ చారిత్రాత్మక చిత్రానికి వినోద పన్ను మినహాయింపు ఇవ్వాలని కోరారు.

## జీవో నెంబర్ 115 రద్దు చేయాలి

గత ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాంట్రాక్టు నర్సుల భవితవ్యం అగమ్య గోచరంగా మారిందన్నారు. రోగులకు అవసరమైన వైద్య సేవలు అందించేందుకు నర్సింగ్ విద్యలో డిగ్రీ / పీజీ / పీహెచ్డీ పూర్తి చేసి అనేక సంవత్సరాల నుండి ముఖ్యంగా కోవిడ్ కష్ట కాలంలో కూడా వారియర్లుగా పనిచేసిన కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులను పక్కనపెట్టి.. ఏఎన్ఎం లకు స్టాఫ్ నర్సుగా పోస్టింగులు ఇచ్చే ప్రయత్నం ఎంత మాత్రం సరి కాదన్నారు. ఈ నేపథ్యంలోనే జీవో నెంబర్ 115 రద్దు చేసి కాంట్రాక్టు స్టాఫ్ నర్స్ లకు న్యాయం చేకూరా విధంగా చర్యలు తీసుకోవాలని నారా లోకేష్ కు విజ్ఞప్తి చేశారు.

# చిత్తశుద్ధితో అధికారులు పనిచేయాలి

**ప్రతి వారం ప్రగతి కనిపించాలి**

**27 నుంచి లబ్ధిదారులను చైతన్యపరచాలి**

**నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు**

**అధికారులను హెచ్చరించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్**



విశాఖపట్నం సెప్టెంబరు 26 మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదల సొంతిటి కలను నిజం చేయడంలో నిర్లిప్త ధోరణి కనబరిస్తే ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ సంబంధిత అధికారులను హెచ్చరించారు. పనుల పురోగతిపై లక్ష్యాలు నిర్దేశించినప్పటికీ ప్రగతిని సాధించకపోవడం పట్ల కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఇంజినీరింగ్ అధికారులు, అసిస్టెంట్లు, ఎమినిటీస్ సెక్రటరీలు చిత్తశుద్ధితో పనిచేసి ప్రగతిని సాధించాలని పేర్కొన్నారు.గతంలో మాదిరిగా ఇసుక, సిమెంట్, ఐరన్,ఇటుక తదితర సమస్యలు లేవని, అయినప్పటికీ పనుల్లో పురోగతి కనిపించకపోవడం శోచనీయమని అన్నారు. ఇకపై ఎటువంటి సాకులు వినడానికి తాము సిద్ధంగా లేమని, ఇదే కొనసాగితే సహించేదిలేదని కలెక్టర్ స్పష్టం చేశారు. బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గృహ నిర్మాణాల ప్రగతిపై సంబంధిత అధికారులు, గుత్తేదారులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఎమినిటీస్ సెక్రటరీలతో కలెక్టర్ సమీక్షించారు. తొలుత గృహ నిర్మాణాల పురోగతిపై మండలాల వారీగా సమీక్షించిన ఆయన వచ్చే సోమవారం నుంచి అన్ని లేఅవుట్లలో గృహ నిర్మాణాలు జరగాలని అన్నారు. లబ్ధిదారులు ముందుకు వచ్చి నిర్మాణాలు చేసుకునేలా, ఈ నెల 27,28,29 తేదీల్లో చైతన్య వంతులను చేయాలని ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఎమినిటీస్ సెక్రటరీలను ఆదేశించారు.ఈ పథకంలో లబ్ధిపొందిన వారికి మరొక్క గృహ పథకంలో అవకాశం ఉండబోదని లబ్ధిదారులకు తెలియ జేయాలని అన్నారు. గుత్తేదార్లతో ప్రత్యేకంగా మాట్లాడి నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలని సూచించారు. రోజుకు 100 ఇళ్ల వరకు స్టేజ్ అప్డేషన్ జరగాలని నిర్దేశించారు. స్థానికంగా ఉన్న సమస్యలపై తక్షణ పరిష్కారానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. జియో ట్యాగింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, లబ్ధిదారులకు అన్ని విధాలుగా తోడ్పాటు అందించాలని తెలిపారు. ఇళ్ల నిర్మాణాలను నిర్ణీత సమయం లోగా పూర్తి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. మార్చి 2025 నాటికి అన్ని లేఅవుట్లలో ఆర్సీ స్టేజికి ఇళ్లను తీసుకురావాలని, ఇంకా ఆరు మాసాల గడువు ఉన్నందున, ఈలోగా అన్ని ప్రారంభం కావాలని కలెక్టర్ వివరించారు. గృహ నిర్మాణాలతో పాటు మౌలిక వసతు లపై దృష్టి సారించాలని, అందులో ఇబ్బందులు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. పేదల సొంతిటి కలను నెరవేర్చి, వారి సంతోషంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సాంకేతిక సమస్యలను అధిగమించి నిర్మాణాల్లో జోరు పెంచి, జిల్లాను మంచిస్థానంలో నిలిపేందుకు కృషిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పీడీ డి.అఖిల, ఇంజినీరింగ్ అధికారులు, గుత్తేదార్లు,ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఎమినిటీస్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# ఫిషరీ సర్వే ఆఫ్ ఇండియా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం

మధురవాడ సెప్టెంబరు 26మనం న్యూస్

మత్స్య, పశు సంవర్ధక, పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ,భారత ప్రభుత్వం, న్యూఢిల్లీ ఆదేశాలు ప్రకారం భారతీయ మత్స్య పరిశోధనా సంస్థ ఎఫ్ ఎస్ ఐ, విశాఖపట్టణం స్వచ్ఛత హీ సేవా 2024-40 ప్రిపరేటరీ ఫేజ్ లో బాగంగా ఈ నెల 17 నుంచి అక్టోబర్ 1, వ తారీఖు వరకు వివిధ స్వచ్ఛతా అవగాహన సదస్సులు, ర్యాలీలు, బీచ్ క్లీనింగ్, మొక్కలు నాటడం,పాఠశాల విద్యార్థులకు చిత్ర లేఖన పోటీలు మొదలగునివి నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా బుధవారం నాడు చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఎనిమిది, తొమ్మిది, పదవ తరగతి విధ్యార్థులు 50 మంది కి చిత్ర లేఖణ పోటీ నిర్వహించారు. ఇందులో విజేతలును అక్టోబర్ 1 వ తేదీన స్వచ్ఛతా - హీ- సేవా ముగింపు కార్యక్రమం లో బహుమతులు అందజేయడం జరగుతుందన్నారు.




అలగే పాఠశాల ఆవరణలో వివిధ రకాలు అయిన 60 మొక్కలును, భారతీయ మత్స్య పరిశోధనా సంస్థ కార్యాలయ ముఖ్య అధ్యక్షులు డి. భీమిరెడ్డి అధ్యక్షతన " అమ్మ పేరుతో ఒక మొక్క' అనే నినాదంతో మొక్కలు నాటరు. ఇందులో భాగంగం సేకరించన చెత్త నిర్వాహణ నిమిత్తం ఎఫ్ ఎస్ ఐ తరుపున రెండు డస్ట్ బిన్నులు సూరి పాఠశాలకి అందించారు. ఈ కార్యక్రమంలో భారతీయ మత్స్య పరిశోధనా సంస్థ అదికారులు, సిబ్బంది, నౌకల (మత్స్య షికారి, మత్స్య దర్శిని) సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎన్ ఎస్ వి ఎస్ సోమయాజులు, అధ్యాపకులు, పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఘనంగా పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి

భీమునిపట్నం, సెప్టెంబర్ 25, మనం న్యూస్: పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి ని పురస్కరించుకొని స్థానిక చిన్నబజార్ వద్ద వార్డు బీజేపీ అధ్యక్షురాలు కంటుభుక్త సునీత అధ్యక్షతన పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం కన్వీనర్ కంటుభుక్త రామానాయుడు మాట్లాడుతూ పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ లో ప్రాదేశిక సహ ప్రచారక్ గా వుండి 1951 లో స్థాపించబడిన భారతీయ జన సంఘ్ లో ఉపాధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహించి,1967 లో భారతీయ జన సంఘ్ అధ్యక్షునిగా మరణించే వరకు కొనసాగి, భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతానికి పునాదిగా చెప్పబడే ఏకాత్మతా మానవతా వాదం సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన మహనీయుడు అని అన్నారు. అనంతరం భీమిలి మేదర వీది వద్ద వున్న అన్నా కేంటీన్ లో పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ పేరు మీద మధ్యాహ్నం బోజనం వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు అప్పికొండ ఆదినారాయణ, పోతిన జీవన్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## వరద ప్రభావం వల్ల నష్టపోయిన బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు రూ. 25 లక్షలు సహాయం

### జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

అనకాపల్లి, సెప్టెంబర్ 25 (మనం బ్యూరో):- ఇటీవల విజయవాడలో కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు మెస్సర్స్ టోయోత్సు రేర్ ఎర్త్స్, రాంబిల్లి మండలం యూనిట్ వారు 25 లక్షల రూపాయల చెక్కును జిల్లా యంత్రాంగానికి అందజేసినట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు.జిల్లా కలెక్టర్ పిలుపుమేరకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ క్రింద మెస్సర్స్ టోయాట్సు రేర్ ఎర్త్స్, అచ్యుతాపురం మేనేజింగ్ డైరెక్టర్ కోయిచి సాటో వారు రూ.25 లక్షల చెక్కు ను జిల్లా కలెక్టర్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో మెస్సర్స్ టయోస్సు రేర్ ఎర్త్స్, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ బి.మురళీధర్ రావు, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్ పాల్గొన్నారు.

# హత్య ప్రయత్నం కేసులో ముద్దాయి కి 5 సం..లు కఠిన కారాగార శిక్ష మరియు రూ 5 వేలు జరిమానా

**ముద్దాయి: సింగం పల్లి రాము, 34 సం.,లు, తండ్రి రాజు, బంగారు మెట్ట గ్రామం, బుచ్చేయ్యపేట మండలం, అనకాపల్లి జిల్లా**

**ఫిర్యాది/గాయపడిన వ్యక్తి: ముత్యాల నూకరాజు, బంగారు మెట్ట గ్రామం, బుచ్చేయ్యపేట మండలం, అనకాపల్లి జిల్లా**

అనకాపల్లి సెప్టెంబర్ 25 (మనం బ్యూరో):- హత్యా ప్రయత్నం కేసులో ముద్దాయికి ఐదు సంవత్సరాలు కారగాల శిక్షా మరియు 5 వేలు రూ.. జరిమానా విధించినట్లు చోడవరం జడ్జి వేసినట్లు విధించినట్లు జిల్లా ఎస్పీ శ్రీమతి దీపిక పాటల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె కేసు వివరాలను ఈ విధంగా తెలియజేశారు.



తేదీ.29.07.2021 న ఉదయం 10:30 గంటలకు ముత్యాల నూకరాజు (కూతుర్ని ఇచ్చిన మామ), అను వ్యక్తిని అతని అల్లుడైన నిందితుడు సింగం పల్లి రాము తండ్రి (లేటు) రాజు భార్య వరకట్న వేధింపులు కేసు సంబంధించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఉద్దేశంతో ఇరువురి మధ్య గొడవ జరిగి హత్య చేయాలని ఉద్దేశంతో చాకు తో మెడ పైన సింగం పల్లి రాము మామ అయిన ముత్యాల నూకరాజు ను గాయపరిచి నందున బుచ్చేయ్యపేట పోలీస్ స్టేషన్ నందు ఎఫ్ఐఆర్ నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేసి, ఎస్సై బి.రామకృష్ణా అభియోగపత్రం గౌరవ అదనపు జిల్లా కోర్టు, చోడవరం దాఖలు చేశారన్నారు.ఈ కేసును జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో విచారణ జరపగా,తదుపరి విచారణ పూర్తయిన తర్వాత సీనియర్ సివిల్ జడ్జి, చోడవరం కోర్టు ఈ.రాజేంద్ర బాబు ముద్దాయి కి 5 సం లు కఠిన కారాగార శిక్ష మరియు రూ.5,000/- జరిమానా విధించి, జరిమానా కట్టన పక్షంలో 6 నెలలు సాధారణ జైలు శిక్ష విధిస్తూ, గాయపడిన ముత్యాల నూకరాజుకి రూ.25,000/- నష్టపరిహారం ఇవ్వాలని తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కేసులో అదనపు పి.పి వేచలపు వెంకటరావు వారి వాదనలు సమర్థిస్తూ చోడవరం,సీనియర్ సివిల్ జడ్జి తీర్పును వెల్లడించడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా. జిల్లా ఎస్పీ శ్రీమతి ఎం.దీపిక దర్యాప్తు అధికారి బుచ్చేయ్యపేట పి.ఎస్

ఎస్సై బి.రామకృష్ణ ను,వాదనలు వినిపించిన అదనపు పీ.పీ వేసలపు వెంకటరావుని, బుచ్చేయ్యపేట పోలీస్ సిబ్బంది మరియు కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బంది సాక్షులను సకాలంలో కోర్టులో హాజరు పరిచి, నిందితులకు శిక్ష పడే విధంగా దర్యాప్తు నిర్వహించిన అధికారులను అభినందించారు.



# నక్కపల్లిలో ముగ్గులపోటీలు



నక్కపల్లి సెప్టెంబర్ 25 (మనం న్యూస్):- వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని నక్కపల్లి కృష్ణాక్లబ్ ఆవరణలో బాలవినాయక యూత్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నిర్వహించిన రంగవల్లుల పోటీలు పలువురు ను ఆకట్టుకున్నాయి. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు వ్యవహరించారు.ఈ పోటీలలో 40 మంది విద్యార్థులు, మహిళలు, ఉత్సాహంగా పాల్గొని పురవీధులను శోభాయమానంగా తీర్చిదిద్దారు. విజేతలుగా నిలిచిన ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాలవారికి విలువైన బహుమతులను అందజేయడంతో పాటు పోటీల్లో పాల్గొన్న వారందరికీ ప్రోత్సాహక బహుమతులను కూడా ఉపాధ్యాయుడు ఆచార్యులు చేతులమీదుగా అందజేశారు.

## ఘనంగా వినాయక నిమజ్జనోత్సవం





నక్కపల్లి సెప్టెంబర్ 23 (మనం న్యూస్):-నక్కపల్లి మండలం కృష్ణా క్లబ్ ఆవరణలో గల వినాయకుని నిమజ్జనోత్సవం ఘనంగా నిర్వహించారు.నక్కపల్లిలో జాతీయ రహదారి ఆనుకుని ఉన్న కృష్ణా క్లబ్ ఆవరణలో ఉన్న శ్రీ బాల వినాయక ఉత్సవ కమిటీ బుధవారం సాయంత్రం నిర్వహించిన లడ్డు వేలం పాటలో దేశెట్టి శ్రీను ఆశ దంపతులు వినాయక లడ్డును 12,600 కి వేలం పాట పాడి లడ్డును సొంతం చేసుకున్నారు. ఈ వినాయక ఉత్సవంలో ఎంతో ఎదురుచూసిన బంపర్ ప్రైజ్ అయిన మొదటి ప్రైజ్ స్మార్ట్ టీవీ గంగిశెట్టి లోవరాజు వారికుమారుడు రోహిత్ కు దక్కింది. అనంతరం ఈ వినాయకుని భారీ గజమాలతో అలంకరించి ఊరేగింపుగా భారీగా బాణాసంచా పేల్చి గ్రామంలో ఉన్న అన్ని వీధులు భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. అనంతరం ఉపమాక కోనేరులో తెల్లవారుజామున నిమజ్జనం చేశారు.


## తొమ్మిదో రోజు సదరం క్యాంపు లో పాల్గొన్న కూటమి నాయకులు

అనకాపల్లి, సెప్టెంబర్ 25 (మనం ప్రతినిధి): అనకాపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ మైదానం లో జరుగుతున్న తొమ్మిదో రోజు సదరం క్యాంపు లో బుధవారం కూటమి కార్యకర్తలు నాయకులు ఆళ్ల రామచంద్ర రావు, తాడి శాంత కుమారి, రాయపు రెడ్డి లక్ష్మణరావు. హప్పికొండ గణేష్. కసిరెడ్డి వాసు, యలకుల సత్య, యలకుల ధర్మ. దాడి జయశంకర్. ఊడి కుమారి, కాండ్రేకుల లక్ష్మీనారాయణమ్మ పాల్గొని సదరం క్యాంపు జరుగుతున్న తీరు పరిశీలించి, ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్థానిక ఎమ్మెల్యే రామకృష్ణ ఆదేశాలు తో త్రాగునీరు, భోజన ఏర్పాటులు చేసి దివ్యాంగులకు సహాయ, సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో సూపరిడెంట్ డాక్టర్ శ్రీనివాస్, వైద్యులు డాక్టర్ గంగాధర్ రావు, డాక్టర్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.



# జీవీఎంసీ ఆదాయానికి గండి కొట్టే పనిలో టౌన్ ప్లానింగ్ అధికారులు

అనకాపల్లి, సెప్టెంబర్ 25 (మనం ప్రతినిధి): అనకాపల్లి జీవీఎంసీ ఆదాయానికి గండి కొట్టే పనిలో టౌన్ ప్లానింగ్ అధికారులు ఉన్నారని, అవినీతికి నిలయంగా అనకాపల్లి జివిఎంసి అధికారులు పని చేస్తున్నారని ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వానపల్లి రమణ ఒక ప్రకటన లో ఆరోపించారు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయం వీరి జేబులోనికి పోతుందన్నారు. దీనికి ఉదాహరణ అనకాపల్లి జీవీఎంసీ ఎదురుగా జరుగుతున్న మూడంతస్తుల బిల్డింగ్ నిర్మాణం ఈ నిర్మాణానికి జీవీఎంసీ అనుమతులు తీసుకుని అనుమతులకు విరుద్ధంగా బిల్లింగ్ నిర్మాణం చేస్తున్నారని అనుమతులు లేకుండా సెల్లార్ నిర్మాణం చేసేస్తున్నారని సెట్ బేక్ లు కూడ లేకుండా నిర్మాణ%శీ% చేపడుతున్నారని తెలిపారు. ఈ విషయం సచివాలయ టౌన్ ప్లానింగ్ ఉద్యోగి గిరీష్ వివరణ అడగ్గా ఈ నిర్మాణంలో ఎటువంటి లోపాలు లేవని చెప్పారని. అయితే సమాచార హక్కు చట్ట ప్రకారంగా అడిగితే నిర్మాణంలో లోపాలు ఉన్నాయని నోటీసులు ఇచ్చామని చెప్పి మాకు సమాచారం ఇచ్చారని రమణ తెలిపారు. దీనిపై ఏసీపీ కి నెలరోజుల క్రితం ఫిర్యాదు



చేస్తే ఈ రోజు వరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఏప్పుడు జీవీఎంసీ కార్యాలయానికి వెళ్లిన ఏసీపి తమ రూమ్ లో ఉండడం లేదని, తను బిజీగా ఉన్నానని వేరువేరు పనులు మీద తిరుగుతున్నట్లు సమాధానం చెబుతూ తున్నారని తెలిపారు. దీనిపై జీవీఎంసీ జోనల్ కమిషనర్ కి ఫిర్యాదు చేస్తే నేను (రమణ) చేసిన ఫిర్యాదు కాపీ బిల్డింగ్ ఓనర్ దగ్గర ఉందని ఈ విషయమై జోనల్ జోనల్ కమిషనర్ ని అడిగితే మీ ఫిర్యాదు కాపీ బిల్డింగ్ ఓనర్ కి ఎవరు ఇచ్చారో అధికారి పై చర్యలు తీసుకుంటాను అంటున్నారని చెప్పారు. నోటీసులు ఇచ్చి చాలా రోజులు అవుతున్న చర్యలు తీసుకోవలసిన అధికారులు అక్రమ నిర్మాణానికి తమ వంతు సహకారం అందిస్తున్నారన్నారు. బిల్డింగ్ ఓనర్ నా నిర్మాణమే కాదు ఇలాంటి నిర్మాణాలు జీవీఎంసీ పరిధిలో చాలా ఉన్నాయి వాళ్లు కట్టుకుంటున్నట్లు నాకు నచ్చినట్లు నేను కట్టుకుంటున్నాను జీవీఎంసీ అధికారులకు ఇవ్వవలసిందంతా ఇచ్చేసాను అంటున్నా డంటే పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో తెలుస్తుందని ఇలాంటి అధికారులపై జీవీఎంసీ కమిషనర్ ఏసీబి దృష్టి సారించి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వానపల్లి రమణ కోరుతున్నారు.



# భీమిలి ఎంపిడిఓగా ఎన్. హనుమంత రావు

భీమునిపట్నం, సెప్టెంబర్ 25, మనం న్యూస్: భీమిలి మండల పరిషత్ అధికారి గా ఎన్. హనుమంతరావు మంగళవారం భాద్యతలు స్వీకరించారు. ఈయన అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మండలం, నాతవరం ఎంపిడిఓ గా పనిచేసి బదిలీ పై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ ఎంపిడిఓ గా పనిచేసిన డా. వి. జానకి ఆనందపురం మండల ఎంపిడిఓ గా బదిలీ అయ్యారు. కాగా బాధ్యతలు చేపట్టిన హనుమంత రావు మనం ప్రతినిధి తో మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా కృషి చేస్తానన్నారు. ప్రతీ అంశాన్ని చర్చించి సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. మండలాన్ని దీటైన మండలంగా తీర్చిదిద్దుతానని అన్నారు.

# విద్యుత్ సరఫరాకి అంతరాయం

మధురవాడ సెప్టెంబరు 26మనం న్యూస్....జోన్ 3 ఎలక్ట్రికల్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు మధురవాడ సబ్ స్టేషన్ కి చెందిన 11కేవి చంద్రంపాలెం ఫీడర్ పై మరమ్మత్తుల పనులు చేపడుతున్నారు. శుక్రవారం ఉదయం 09:00 నుండి మధ్యాహ్నం 03:00 గంటల వరకు చంద్రంపాలెం, మధురవాడ మెయిన్ రోడ్, దుర్గ నగర్ 1,దుర్గ నగర్ 2,కృష్ణ నగర్, పోర్ట్ కాలనీ మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు మధురవాడ సబ్ స్టేషన్ ఎలక్ట్రికల్ ఎఇ తెలిపారు.ఆ ప్రాంతాల ప్రజలందరు సహకరించాలాని కోరారు.

======

# సీతానగరం, తగరంపూడి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

అనకాపల్లి, సెప్టెంబర్ 25 (మనం ప్రతినిధి):అనకాపల్లి మండలం లో సీతానగరం, తగరంపూడి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి బి. మోహన్ రావు, అనకాపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు రామారావు, రైతు శిక్షణ కేంద్రం ఏడిఏ శ్రీధర్, మురళి, పాల్గొని ఎరువులు యొక్క రాయితీ వివరాలు పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి తెలియజేశారు. సీతానగరంలోని వరి పొలాలని సందర్శించడం జరిగింది. ఈ క్షేత్ర సందర్శనలో నిన్న రాత్రి కురిసిన 90 మిల్లీమీటర్ల వర్షపాతం వల్ల ముఖ్యంగా వరి పంటకు చాలా ఉపయోగమైనది గ్రామంలోని వరి పొలాలు అన్నీ కూడా ఊడ్చి 45



రోజులు దాటిన పెదప ఇంకొక 15 రోజుల్లో చిరు పొట్ట దశకు చేరుతుంది కాబట్టి ప్రతి రైతు విధిగా ఎకరా వరి కి యూరియా 25 కేజీలు, పొటాష్ 20 కేజీలు వెయ్యాలని సూచించడం జరిగింది. అదేవిధంగా తగరంపూడి గ్రామంలో కూడా రైతులకు మండల వ్యవసాయాధికారి పి. రంగాచారి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త శ్రీ రమణమూర్తి వివరిస్తూ ముఖ్యంగా ఈ ప్రాంతంలో ఆర్జిఎల్ 2537 రకాన్ని ఎక్కువగా వేయడం జరుగుతుంది కానీ దీని బదులు వరి రకం ఎంటియు 1224, ఎంటియు 1318 రకాలను వేసుకున్నట్లయితే మంచి దిగుబడులు సాధించవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రామారావు, మార్కెటింగ్ శాఖ నుండి రాజేష్, రెండు గ్రామాల సర్పంచులు సుంకర చంటి, యాదగిరి అప్పారావు రైతు నాయకులు ప్రకాష్, సేంద్రీయ వ్యవసాయం సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం,అభివృద్ధి సాధ్యం

## సర్పంచ్ పున్నమ్మ
## 100 రోజుల్లో ప్రజలు మెచ్చిన మంచి ప్రభుత్వం

అనంతగిరి సెప్టెంబర్ 25 మనంన్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు అనంతగిరి మండలం కొండిబ పంచాయితీ గ్రామ సచివాలయంలోని పంచాయితీ సర్పంచ్ పంచాడి పున్నమ్మ,అధ్యక్షతన బుధవారం" ఇది మంచి ప్రభుత్వం"కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామంలో సచివాలయ సిబ్బంది, గడపగడప తిరుగుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వంద రోజుల్లో సాధించిన ప్రగతి పై కరపత్రం పంచుతూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పంచాయతీ సర్పంచ్ మాట్లాడుతూ "ఇది మంచి ప్రభుత్వం" అనే కార్యక్రమం ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజుల్లో సాధించిన విజయాలు సంక్షేమం, అభివృది గురించి ప్రజలకు అందించిన పథకాలు అమలు విధానాన్ని వివరించారు.అనంతరం ఎన్డీఏ కూటమి సభ్యులు అనంతగిరి మండల టిడిపి యువ నాయకులు పొండోయి జగన్ బాబు, బిజెపి యువ మోర్చా అడ్డాల సోమరాజు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డీఎస్సీ లో 16,437 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేపట్టడం, పెన్షన్ ఒకేసారి1000 పెంచి 4000రూ" పెన్షన్ ఇవ్వడం మొదటి నెల ఒక్కొక్కరికి 7000 వేల రూపాయలు చొప్పున ఒకేరోజు పంపిణీ చేయడం దేశంలోనే ఒక తిరుగులేని సంక్షేమం చరిత్ర. ప్రతి నెల ఒకటో తారీఖున జీతాలు ఇస్తూ, స్థానిక సంస్థలకు రూ "1452 కోట్లు ఇచ్చి పంచాయితీలకు



ప్రాణం పోశారన్నారు.ప్రజలకు నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్"ను రద్దుచేసి ప్రజల ఆస్తులను భద్రత కల్పించడం జరిగిందని

ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ఉన్న అన్ని పంచాయతీలను ఒక తాటి మీదకు తెచ్చి ఒకేసారి గ్రామసభ నిర్వహించి రికార్డు సృష్టించారని అన్నారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయ కార్యదర్శి కొర్ర దామోధార్, సిబ్బంది, వీఆర్వో రాజ్యలక్ష్మి, పూర్వ ఎంపీటీసీ సారా దొన్ను, టిడిపి సీనియర్ నాయకులు దయానిధి, వార్డు సభ్యులు కృష్ణ మూర్తి నాయుడు, కిల్లో రాజు,కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌ను అవమానించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలి



## దేవరాపల్లిలో నిరసన చేపట్టిన దళితులు

దేవరాపల్లి సెప్టెంబర్ 25 (మనం న్యూస్): డాక్టర్ అంబేద్కర్ ఫ్లెక్సీ చింపిన ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు, దళిత డాక్టర్ పై దాడి చేసిన ఎమ్మెల్యే పంతం నానాజీలను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ దేవరాపల్లిలో దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజ్యాంగ నిర్మాతను అవమానపరిచే విధంగా ప్రవర్తించిన ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు, దళిత డాక్టర్ పై దాడి చేసి బహిరంగంగా కులం పేరుతో దూషించిన ఎమ్మెల్యే పంతం నానాజీలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. భవిష్యత్తులో మళ్లీ ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. అంతకుముందు జరిగిన మండల కమిటీ సమావేశంలో ఇటీవల హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా వైస్ చైర్మన్ గా ఎన్నికైన కార్లి సాయి సుందరరావును బ్లూ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల దళిత నాయకులు కాటపల్లి అప్పారావు, వేచలపు గంగాధరరావు, పరవాడ అప్పారావు, సబ్బవరపు మాలిబాబు, కంచిమాల అప్పారావు, తాడి ఎర్నిబాబు, కాటపల్లి నాగభూషణం, ఉల్లి దేముళ్ళు, కన్నాబత్తుల రాజు, కాటపల్లి అప్పారావు ( వెలుగు) సబ్బవరపు దారప్ప, దేగల సుదర్శన్, దువ్వాడ రమేష్, పరశురామ్, సన్నిబాబు, నరసింహమూర్తి, కామరాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపముఖ్యమంత్రి దీక్షకు మద్దతుగా అనకాపల్లి జనసేన నాయకులు మూడవ రోజు కొనసాగించిన దీక్ష



అనకాపల్లి సెప్టెంబర్ 25 (మనం న్యూస్):– టీడీపీ – జనసేన – బీజేపీ కూటమి శ్రేణుల కలయికలో హిందువుల ప్రసిద్ధి క్షేత్రం,దేవాది దేవుడు ఏడుకొండలవారి సన్నిధైన తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డూ ప్రసాదం తయారీలో జంతు అవశేషాలతో చేసిన కల్తీ నెయ్యి వినియోగించి పాపాన్ని ముటకట్టుకున్న గత వైసీపీ ప్రభుత్వం వైఖరి ని ఖండిస్తూ నిరసనగా మరియు జరిగిన అపచారానికి ప్రాయశ్చిత్తంగా అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రాయశ్చిత్త దీక్ష బుధవారం నాడు మూడవ రోజు దీక్ష కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ దీక్ష ఉదయం 10 గంటలో నుండి సాయంత్రం 4.30 వరకు అనకాపల్లి జనసేన ఆఫీస్ రింగ్ రోడ్డు లో జరిగింది. బీమరశెట్టి రాంకీ దీక్షలో పాల్గొన్న వారినీ అభినందించి నిమ్మ రసము ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కర్రీ వెంకట సత్యనారాయణ,బిశెట్టి సుధా,దాడి నాగరాజు,కోరిబిల్లీ పరి, కోణతాల త్రినాధ్,పసుపులేటి శ్రీనివాస్,గంటి రవికుమార్,మంగ ఈశ్వర్,దూలం గోపి,బర్ణికాన రాము, రాముడు,అరవింద్,జగదీష్ కూటమి శ్రేణులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులు అయ్యి జయప్రదం చేశారు.

# పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి పుష్పాంజలి ఘటించిన అనకాపల్లి జిల్లా బిజెపి నాయకులు



అనకాపల్లి, సెప్టెంబర్ 25 (మనం ప్రతినిధి): జన సంఘ్ నేత, నిస్వార్ధ నాయకులు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ఆదేశం మేరకు బుధవారం ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా బీజేపీ నాయకులు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అనకాపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దీన్ దయాల్ ఉపాధ్యాయ జనసంఘ్ స్థాపకుల్లో ఒకరన్నారు. కొందరు మరణించే వరకు జీవిస్తారు, కొందరు మరణించిన తర్వాత కూడా జీవిస్తారు అని అటువంటి గొప్ప వ్యక్తి అంత్యోదయ సిద్ధాంతం ద్వారా పేదల సంక్షేమానికి, గ్రామీణ అభివృద్ధికి మరియు సమానత్వానికి చొరవ చూపిన మహనీయుడని కొనియాడారు. ప్రాథమిక విద్యకు శ్రీకారం చుట్టిన దయాళ్ చదువుతున్న పుడు ఆర్ఎస్ఎస్‌తో పరిచయం ఏర్పడి, అప్పటినుండి ఆయన జీవిత విధానం,గమ్యం మారిపోయిందని, సంఘ్‌లో పనిచేస్తూనే,సంఘ్ విస్తరణకు పూర్తి సమయం ఇచ్చేందుకు చదువుకు స్వస్తి పలికారని అదేవిదంగా సంఘ్ లో ఉన్నతమైన పదవిని స్వీకరించి ఎంతో నిరంబడరంగా సాధారణ వ్యక్తి వలె దేశ పర్యటనలో భాగంగా రైలులో సాధారణ భోగిలో సామాన్యులతో ప్రయాణం చేసేవారు అని అఖిలభారత జాతీయ ప్రధాన కార్యదర్శి పదవికి వన్నె తెచ్చారు అని ఎంతో బాధ్యతాయుతంగా సేవలు చేశారని పేర్కొన్నారు. జనసంఘ్ ద్వారా పార్టీ కార్యకలాపాలను నిర్వహించి, ప్రజాప్రతినిధిగా నిస్వార్ధ సేవలు అందించారని గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా దీనదయాళ్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గేదల స్వరూప్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండబాబు, అసెంబ్లీ కన్వీనర్ బొడ్డేడ నాగేశ్వరావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కర్రీ రామకృష్ణ, మండల అధ్యక్షులు నర్సింగ్ యాదవ్, గోంతిన సాయి రామ్, జ్యోతిష్ కుమార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# "బోడపాటి"ని సత్కరించిన రేషన్ డీలర్లు



నక్కపల్లి, సెప్టెంబర్ 25 (మనం న్యూస్):– రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎన్నికైన పాయకరావుపేట నియోజకవర్గం చెందిన బోడపాటి శివ దత్తును బుధవారం మర్యాదపూర్వకంగా నక్కపల్లి మండల రేషన్ డీలర్లు కలిశారు. శివ దత్తుకు ఈ పదవి రావడం ఆనందదాయకమని అన్నారు. ఈ మేరకు రేషన్ డీలర్ సంఘం నాయకులు నల్లల ఈశ్వరరావు ఆధ్వర్యంలో విష్ణు ,నున్న సుబ్రహ్మణ్య గుప్త, కొత్త శ్రీనివాసరావు, హరి, కొత్త సందీప్ తదితరులు కలిసి ఘనంగా సత్కరించారు.

# పొలం నీటి తగాదాలు మధ్య ఇరువర్గాలు మధ్య ఘర్షణ

## తీవ్ర గాయాలు పాలైన భార్యాభర్తలు చికిత్స పొందుతూ భార్య మృతి

గొలుగొండ సెప్టెంబర్ 25, (మనం న్యూస్):– మండలంలో గొలుగొండ పంచాయితీ శివారు గ్రామం శీరామపురం గ్రామంలో రుత్తల రామకృష్ణ , చిటికెల తాతీలు కుటుంబల మధ్య పొలం నీటి తగాదాలు జరగడం వల్ల చిటికెల తాతీలు అనే వ్యక్తి రుత్తల రామకృష్ణ , తమ భార్య అయిన రామలక్ష్మి పై కత్తితో దాడిచేయడం వల్ల చేతులతో అడ్డుకోవడం తో రెండు చేతులపై కత్తి వేటు పడి గాయాలు ఏర్పడటం జరిగింది. వెంటనే సమిపంలో ఉన్న గ్రామస్తులు నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరిలించడం జరిగింది. అక్కడ నుండి కెజిహెచ్ కి రిఫర్ చేయగా దాడిలో గాయపడ్డ కొత్తల రామకృష్ణ భార్య రామలక్ష్మి మృతి చెందింది. దీంతో గొలుగొండ పోలీసులు తగాదాకు కారణమైన చిటికెలు తాతీలును అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకున్నందుకు తెలిపారు.

# 30 లీటర్ల నాటు సారా తో ఇద్దరు అరెస్టు రిమాండ్ కు తరలింపు

గొలుగొండ సెప్టెంబర్ 25 (మనం న్యూస్):– గొలుగొండ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రామారావు కు రాబడిన సమాచారం మేరకు జమ్మాదేవిపేట గ్రామానికి చెందిన గెమ్మెల రామన్న దొర మరియు వల్లపు రాజబాబు అనువార్ల నుండి 30 లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకొని ఇద్దరినీ అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు.

# లివైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రహమాన్ రాజీనామా



విశాఖపట్నం సెప్టెంబరు 26మనం న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక సభ్యత్వానికి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి వుడా మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ. రహమాన్ రాజీనామా చేశారు. బుధవారం డాబాగార్డెన్స్ లోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముస్లింల సంక్షేమానికి పెద్దపేట వేస్తానని చెప్పడంతో స్థానిక ముస్లిం నేతల కోరికతో ఈ నిర్ణయం తీసుకున్నానని చెప్పారు.మైనారిటీ శాఖ మంత్రి ఫరూఖ్ వచ్చే నెలలో విశాఖపట్నం వస్తున్న నేపథ్యంలో ఆయనతో మాట్లాడాక ఇందుకు సంబంధించి తుది నిర్ణయం తీసుకుంటామని తెలియజేశారు. ముఖ్యంగా స్థానిక ముస్లింల పెద్దల అభిప్రాయం తీసుకొని ఏ పార్టీలో చేరాలి అనే దానిపై తుది నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.గత వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల ప్రయోజనాలను ఏమాత్రం పరిరక్షించలేకపోయిందని వక్ఫ్ ఆస్తులను పరిరక్షించడంలో విఫలమైందని అన్నారు. ముస్లింల సమస్యలను పలుసార్లు వైసీపీ ముఖ్య నేతలకు నివేదించినప్పటికీ ఫలితం లేకపోయిందని చెప్పారు. ముఖ్యంగా చంద్రబాబు నాయుడు హజ్ యాత్రికులకు లక్ష రూపాయలు చెల్లింపులల,నూర్ భాషా ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం,ముస్లింల ఆస్తులను పరిరక్షిస్తానని హామీ ఇవ్వడంతో తాను వైసీపీకి రాజీనామా చేసినట్లు చెప్పారు.గత వైసీపీ ప్రభుత్వం ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు, విశాఖపట్నం విఐపి రోడ్డులో రాకపోకలకు ఆంక్షలు బీచ్ రోడ్డులో వ్యూ పాయింట్ పేరు మార్పు వంటివి వద్దని తాను చెప్పినా వారెవరు పట్టించుకోలేదని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని భావించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి త్వరలో కూటమిలోని ఏ పార్టీలో చేరాలి అనే దానిపై తుది నిర్ణయం తీసుకుంటానని చెప్పారు. ఈ సమావేశంలో ముస్లిం నేతలు రహంతుల్లా బేగ్,ఎస్కే అహ్మద్ ఆలీ, ఎస్. కె.మునీర్ బాబా, మునీర్,ఎస్ జె బుఖారి తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా పీలా



అనకాపల్లి, సెప్టెంబర్ 25 (మనం ప్రతినిధి): గుంటూరు లోని సచివాలయంలో రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు సచివాలయంలో నూతనంగా ఎన్నికైన 21మంది కార్పొరేషన్ల చైర్మన్లతో ఆయన భేటీ అయ్యారు.

# విద్యార్థి సర్వతోముకాభివృద్ధియే మా ధ్యేయం

చోడవరం సెప్టెంబర్ 25(మనం న్యూస్):-శ్రీ వివేకానంద విద్యాసంస్థల ఆధ్వర్యంలో నడుపబడుతున్న విద్యార్థి డిగ్రీ కళాశాల లో నేడు మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు ఆహ్వానం పలుకుతూ వినూత్న కార్యక్రమం జరిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆలోచింపజేశాయి,ముఖ్యంగా సాయి అనే విద్యార్థి అమ్మ ఒక్కతే ప్రేయసి ఒక్కతే అనే అంశంపై చేసిన ప్రదర్శన కన్నీరు పెట్టించింది.అంతేకాకుండా ప్రథమ సంవత్సరంలో చేరిన విద్యార్థులు కూడా వివిధ ప్రదర్శనలు చేసి పలువురిని ఆలోచింపజేశారు. నృత్యం అంటే కేవలం హావభావాలను ప్రదర్శించడమే కాకుండా వాటితో పాటు ఎదుటివారిలో మంచి ఆలోచనలను రేకెత్తించే విధంగా ప్రదర్శనలు ఉండాలని వారు ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పూసర్ల సంతోష్ కుమార్ మాట్లాడుతూ








విద్యతోపాటు విద్యార్థి ఉపాధి మరియు సర్వతోముఖాభివృద్ధియే ధ్యేయంగా తమ కళాశాల నడపబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు కార్యక్రమాలను చూసి చాలా సంతోషించారు.ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అదట్రావు రామారావు, వేచలపు అర్జునరావు, ఎం. శంకర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ చీపురుపల్లి దేముడు నాయుడు మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## రాష్ట్ర హౌసింగ్ బోర్డు చైర్మన్ గా బత్తుల తాతయ్య బాబు

చోడవరం, సెప్టెంబర్ 25 (మనం న్యూస్): గుంటూరులోని రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర హౌసింగ్ బోర్డు చైర్మన్ గా నియమితులైన టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు సచివాలయంలో నూతనంగా ఎన్నికైన 21మంది కార్పొరేషన్ల చైర్మన్లతో ఆయన భేటీ అయ్యారు.



# రోడ్డంతా రద్దీ- సంత అంతా ఖాళీ

### వారాంతపు చింతూరు సంత

చింతూరు మనం న్యూస్ సెప్టెంబర్ 25: చింతూరు ప్రాంతంలో వారాంతపు సంత ఒక ముఖ్యమైన వ్యాపార కేంద్రంగా మారింది. ఈ సంతలో వివిధ వస్తువులు విక్రయించబడతాయి, ముఖ్యంగా కొండ ప్రాంతాల నుండి కొండరెడ్డులు తెచ్చే బుట్టలు, సాపలు, కూరగాయలు, పండ్లు ,తేనె, వంటి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. సుదూర ప్రాంతాల నుండి కూడా ఈ వారాంతపు సంతకు వస్తూ ఉంటారు అలాగే పక్క రాష్ట్రాలైన చతిస్గడ్ ,ఒరిస్సా రాష్ట్రాల నుంచి కిలోమీటర్ల కొద్దీ ప్రయాణించి వ్యాపారులు,వినియోగదారులు ఈ సంతకు వస్తుంటారు. అందుకే ఈ సంత ప్రత్యేక ఆకర్షణగా నిలిచినప్పటికీ, గ్రామపంచాయతీ తగిన శ్రద్ధ పెట్టకపోవడం వల్ల సమస్యలు పెరుగుతున్నాయి.

సంతలో వ్యాపారం పెద్దఎత్తున జరుగుతుంటే, సంత నిర్వహణకు తగిన సదుపాయాలు అందించడం బాధ్యత, కానీ గ్రామపంచాయతీ అధికారులు సంతపాట నుంచి వచ్చే ఆదాయాన్ని ఇతర అవసరాలకు వాడుతున్నారు. ఫలితంగా వ్యాపారస్తులు రోడ్లపైనే తమ దుకాణాలు ఏర్పాటు చేస్తూ, రహదారులపై తీవ్ర రద్దీ ఏర్పడుతోంది. ముఖ్యంగా రహదారుల పక్కన ఉన్న గృహ సముదాయాల ముందు వ్యాపారస్తుల దగ్గర నుండి ఇంటి యజమానులు పెట్టుకునేందుకు వారానికి 100 నుండి 500 రూపాయలు వసూలు



చేస్తున్నారని దీనితోపాటు సంతకు డబ్బులు రసీదు రూపంలో కట్టవలసి వస్తుందని వాపోతున్నారు .బుధవారం సంతరోజు నేషనల్ హైవేపై రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. 500 మీటర్ల రోడ్డును దాటేందుకు సుమారుగా అరగంట సమయం పడుతోంది, ఇది భవిష్యత్‌లో ప్రమాదాలను కూడా కలిగించవచ్చు. ఈ సమస్యలపై అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు. పోలీసు, ఎమ్ ఆర్ ఓ, ఎం డి ఓ, గ్రామపంచాయతీ అధికారులు



సంత మైదానంలో దుకాణాలను మాత్రమే ఏర్పాటు చేయాలని, రోడ్లపైన వ్యాపారాన్ని నిషేధించాలని సూచించాలి. వ్యాపారస్తులకు త్రాగునీరు, టాయిలెట్ వంటి సౌకర్యాలు కల్పించి, సంతను సక్రమంగా నిర్వహించాలనే ప్రజల ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకొని కార్యాచరణ రూపొందించాలని కోరుకుంటున్నారు

అంతేకాక, ఈ సాంప్రదాయ వారాంతపు సంతను భవిష్యత్ తరాలకు అందించేలా, ఎటువంటి లాభాపేక్షలేని విధంగా నిర్వహించాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ విధంగా సంత అందరికీ ఉపయోగకరంగా, సాంప్రదాయానికి పునాది వేసేలా మారాలి అని ఆసిద్ధం.

# నిజాయితీ ,నిబద్ధత మనిషి ఎదుగుదలకు ముఖ్యం "వీసం, కొప్పిశెట్టి"

నక్కపల్లి, సెప్టెంబర్ 25 (మనం న్యూస్):- ఏ వ్యక్తి ఎదుగుదలకైనా తన పని చేసే వృత్తిలో నిజాయితీ, నిబద్ధత ఉంటే ఆ నిజాయితీ తన చుట్టూ ఉన్న సాటి ఉద్యోగులను ప్రభావితం చేస్తుందని ఆ వ్యక్తి తో పాటు మిగతావారు కూడా ఉన్నతగా ఎదిగేందుకు ఉపయోగపడుతుంది అనడానికి నక్కపల్లిలో పనిచేసిన సబ్ రిజిస్టర్ నిదర్శనమని రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ వీసం రామకృష్ణ, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. నక్కపల్లి సబ్ రిజిస్టర్ గా సిలార్ గౌసి బేగం ఉన్నతగా ఇక్కడ పనిచేసి సబ్బవరం సబ్ రిజిస్టర్ గా



బదిలీపై వెళ్లిన సందర్భంగా డాక్యుమెంట్ రైటర్ల సంఘం కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రామకృష్ణ ,వెంకటేష్ చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. సబ రిజిస్టర్ తో పాటు జూనియర్ అసిస్టెంట్ అటెండర్ లను సత్కరించారు. డాక్యుమెంటరీ రైటర్ల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మురళీకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కృష్ణమూర్తి రమణాచార్యులు, కుమార్, గోవిందు, సన్యాసిరావు తదితరులు ఉన్నారు.

# హైకోర్టు తీర్పు పై హర్షం...!

భీమునిపట్నం, సెప్టెంబర్ 25, మనం న్యూస్: భీమిలిలో గల ఎర్రమట్టి దిబ్బలు తవ్వకాలు తక్షణమే ఆపివేయమని హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై టిడిపి యువ నాయకుడు, వేములవలస పంచాయతీ ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఎర్ర మట్టి దిబ్బలు ప్రకృతి సంపద అన్నారు. అటువంటి మధుర జ్ఞాపకాన్ని తవ్వకాలతో తూట్లు పొడుస్తుంటే పర్యావరణ ప్రేమికులు ఈ వ్యవహారాన్ని తప్పు పట్టడంతో హైకోర్టులో పిల్ దాఖలైందన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపిన తర్వాత తక్షణమే తవ్వకాలను నిలుపుదల చేయాలని జీవీఎంసీ కి ఇతర సంబంధిత శాఖలకు నోటీసులు జారీ చేయడంపై సర్వత్ర ఆనందం వ్యక్తం అవుతుందని కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ తన ప్రకటనలో పేర్కొన్నారు.



# జీవీఎంసీ సర్వసభ్య సమావేశం కొనసాగిస్తూ వాయిదా

## నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి

విశాఖపట్నం సెప్టెంబర్ 25:- మనం న్యూస్

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ సర్వసభ్య సాధారణ సమావేశంలో 11 అంశాలు ఆమోదం పొందాయని, మూడు అంశాలు వాయిదా వేయడమైనదని, తదుపరి సమయాభావం వలన మహిళ కౌన్సిల్ సభ్యులు అభ్యర్ధన మేరకు ఈ సమావేశాన్ని కొనసాగించు గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదా వేయడమైనదని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం జీవీఎంసీ సర్వసభ్య (సాధారణ) సమావేశం కొనసాగింపు చర్యల్లో భాగంగా జీవీఎంసీ కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ జీవీఎంసీ సర్వసభ్య సమావేశంలో ముందుగా జీరో అవర్ ను ప్రారంభించగా అందరు కౌన్సిల్ సభ్యులు వారి వారి వార్డుల్లో సమస్యలను కౌన్సిలకు తెలియపరిచారన్నారు . కౌన్సిల్ సభ్యులు వారి వార్డుల్లో తెలియపరచిన సమస్యలకు సంబంధించిన అంశాలను పరిగణన లోనికి



తీసుకొని 15 రోజుల లోగా పరిష్కార దిశగా కార్యాచరణను చేపట్టాలని కమీషనర్ కు మేయర్ ఆదేశించారు.అనంతరం కౌన్సిల్ అజెండాలో 75 అంశాలు పొందుపరచగా అందు సభ్యులు చర్చించి 1 నుండి 11 అంశాలు ఆమోదించగా 12 ,13 ,14 అంశాలను వాయిదా వేయడమైనదని మిగిలిన అంశాలను రేపు అనగా 26-09 -2024వ తేదీ గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు జరుగబోవు సమావేశంలో చర్చించుటకు వాయిదా వేయడమైనదని మేయర్ తెలిపారు.

# పెండింగ్ వేతనాల చెల్లింపుకు వివోఏలు ఐటిడిఏ వద్ద ఆందోళన

చింతూరు, సెప్టెంబర్ 25: చింతూరు డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల్లో వివోఏలు (వెలుగు కమ్యూనిటీ ఫెసిలిటేటర్లు) తమ పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, ఐటీడీఏ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. రంపచోడవరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

వెంకట్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా వివోఏలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రత్యేకంగా ఈ నాలుగు మండలాల్లో మరింత తీవ్రంగా ఉన్నాయని తెలిపారు. పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించడంతో పాటు ఉద్యోగ భద్రతను కల్పించాలని, మూడు సంవత్సరాల కాల పరిమితి సర్క్యులర్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, ప్రతి వివోఏకు 10 లక్షల రూపాయల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, గ్రామ సంఘాల నుండి ఇవ్వాల్సిన 2000 రూపాయలను తక్షణమే చెల్లించాలని కోరారు.

ఈ మండలాల్లో ఉన్న సీసీలు, ఏపిఎంలతో ఐటిడిఏ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారం కోసం చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. వివోఏలు బస్టాండ్ నుండి ఐటిడిఏ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, వినతిపత్రాన్ని స్పెషల్ ఆఫీసర్ అంబేద్కర్‌కు అందించారు.

ఈ ఆందోళనలో సీనియర్ నాయకులు ఎర్రంశెట్టి శ్రీనివాసరావు, గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్, సిఐటియు మండల కార్యదర్శి పొడియం లక్ష్మణ్, వివోఏల యూనియన్ జిల్లా అధ్యక్షుడు గొర్రె లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.




# మారుమూల గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించిన వ్యవసాయాధికారి శ్రీనివాస్




ఎదబయలు సెప్టెంబర్ 25మనం న్యూస్ : అల్లూరి జిల్లా పెదబయలు మండలం రూడకోట సచివాలయం పరిధిలో కొరవంగి పంచాయతీ గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు .వ్యవసాయ శాఖ పథకాలు,పలు పంటలపై ఆశించు చీడ పీడలు నివారణా చర్యలు,భూసార పరీక్షా ఉపయోగాలు,సేంద్రీయ వ్యవసాయం,పంట నమోదు అంశాలు పూర్తిగా రైతులకు వివరించారు పశు సంవార్ధక శాఖ ద్వారా పశువులలో వ్యాధులు,నివారణ చర్యలు పై అవగాహన చేశారు.నట్టల నివారణ,డయేరియా కు ఆ శాఖకు సంబంధించిన వారితో మందులు సరఫరా చేస్తామని.తెలిపారు ఆ గ్రామ రైతులకు వరి పంట క్షేత్ర సందర్శన చేసి సూక్ష్మ పోషణ లోపాలు గుర్తించి నివారణ చర్యలు కొరకు రైతులకు తెలియపరచారు.

.ఈ కార్యక్రమం లో పాటు గ్రామ ఉద్యాన సహాయకురాలు లక్ష్మి కొండమ్మ,పశు సం వర్ధక శాఖ తరపున మండల లైవ్ స్టాక్ అసిస్టెంట్ . వర లక్ష్మి ఏఎన్ఎం , కొరవంగి గ్రామ ప్రజా ప్రతినిధులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.